# వినాయక వ్రతకల్పం



## పూజా విధానం

# వినాయక వ్రతకల్పము

(క్రియారూపక పూజావిధానం)



**కూర్పు**

**కినిగె.కాం**

(**www.kinige.com**)

# పూజా సన్నాహాలు

వినాయక చవితి రోజు ఉదయాన్నే ఇంటిని శుభ్రం చేసుకుని మామిడి ఆకుల తోరణం కట్టుకోవాలి. వాకిళ్ళను అలంకరించుకోవాలి. కుటుంబ సభ్యులంతా తలంటుకుని స్నానం చేయాలి. దేవుని గది ఉంటే అందులో లేదా పరిశుభ్రమైన ప్రదేశంలో ఒక పీట వేసి, దానిపై మనం తెచ్చుకున్న వినాయకుడి విగ్రహాన్ని ఉంచాలి. తెచ్చిన సామాగ్రిని కూడా అందుబాటులో ఉంచాలి.

వినాయకుడికి ఉండ్రాళ్ళు ప్రీతి కావున ఇతర భక్ష్యాలున్నా లేకున్నా వీటిని తప్పనిసరిగా తయారు చేసుకోవాలి.

వినాయకుడి విగ్రహం ఎదుట పీటపై, కొంచెం బియ్యాన్ని పోసి దానిపై రాగి లేదా వెండి లేదా మట్టి పాత్రను ఉంచాలి. దానికి పసుపు రాసి బొట్లు పెట్టాలి. దానిలో కొన్ని అక్షతలు, పూలు వేసి దానిపై మామిడి ఆకులు వుంచి ఆ పై కొబ్బరికాయతో కలశం ఏర్పాటు చేసుకోవాలి.

ఆ తర్వాత పసుపు ముద్దతో చిట్టి పసుపు గణపతిని తయారు చేసుకోవాలి. పూజకు ముందు ఒక గ్లాసులో చెంచా లేదా ఉద్ధరణి ఉంచుకుని పక్కన మరో చిన్న ప్లేటు పెట్టుకోవాలి. పూజ చేస్తున్నప్పుడు చేతికి పసుపు, కుంకుమలు అవుతాయి. కాబట్టి తుడుచుకోడానికి పక్కన తెల్లని వస్త్రాన్ని ఉంచుకోవాలి.

పూజకి ఇంటిల్లిపాదీ కూర్చోవాలి,  పిల్లలు తప్పకుండా కూర్చోవాలి. విద్యార్థులు తమ పుస్తకాలను వినాయకుడి వద్ద ఉంచి పూజించాలి.



# పూజా సామగ్రి

వినాయకుడి ప్రతిమ, కలశం, దీపారాధన కుందులు, హారతి పళ్ళెం, పంచపాత్ర, ఉద్ధరణి, పాలవెల్లి, ఛత్రం, నెయ్యి లేక నూనె, దీపారాధన వత్తులు, పత్రి (21 రకాల ఆకులు), పసుపు, కుంకుమ, గంధం, అక్షతలు,

అగరువత్తులు, కర్పూరం, వక్కలు, తమలపాకులు, పూలు, పూల దండలు, అరటి పండ్లు, కొబ్బరి కాయలు, బెల్లం, పంచామృతాలు (ఆవు పాలు, పెరుగు, నెయ్యి, తేనె, చక్కెర), వస్త్రం, యజ్ఞోపవీతం, ఉండ్రాళ్ళు, పాయసం, భక్ష్యాలు.

# వినాయక వ్రతకల్పం

**ఓం శ్రీ మహా గణాధిపతయే నమః**

## దీపారాధన

ముందుగా ఈ క్రింది శ్లోకము చదువుతూ దీపాన్ని వెలిగించి, దీపం కుందుల వద్ద అక్షతలు ఉంచి నమస్కరించవలెను

శ్లో: ఆత్మాన మరణింకృత్వా ప్రణవం చోత్తరారణిం|
జ్ఞాన నిర్మథనాభ్యాసాత్ దీపం ప్రజ్వాలయామ్యహం||



## ఘంటారావం




శ్లో: అగమార్థం తు దేవానాం గమనార్థం తు రక్షసాం
కురుఘంటారవం తత్ర దేవతాహ్వాన లాంఛనమ్

(గంటను మ్రోగించవలెను)

## పరిశుద్ధి

(పంచపాత్రలో నీటిని ఉద్ధరిణితో తీసుకుని కుడి చేతి బ్రొటనవేలు, మధ్య, ఉంగరపు వేళ్ళతో నీటిని ఈ క్రింది మంత్రం చెబుతూ తలపై చల్లుకోవాలి)

అపవిత్రః పవిత్రోవా సర్వావస్థాంగతోపి వా
యస్మరేత్ పుండరీకాక్షం సబాహ్యాభ్యంతరశ్శుచిః
పుండరీకాక్ష, పుండరీకాక్ష, పుండరీకాక్షాయ నమః



## వినాయక ప్రార్థన

శుక్లాం భరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం|
ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వవిఘ్నోపశాంతయే||

**శ్రీ విఘ్నేశ్వర షోడశనామ స్తోత్రమ్**

సుముఖశ్చైకదంతశ్చ కపిలో గజకర్ణకః |
లంబోదరశ్చ వికటో విఘ్నరాజో గణాధిపః ||

ధూమ్ర కేతుః గణాధ్యక్షో ఫాలచంద్రో గజాననః |
వక్రతుండ శ్శూర్పకర్ణో హేరంబః స్కందపూర్వజః ||

షోడశైతాని నామాని యః పఠేత్ శృణు యాదపి |
విద్యారంభే వివాహే చ ప్రవేశే నిర్గమే తథా |
సంగ్రామే సర్వ కార్యేషు విఘ్నస్తస్య న జాయతే ||

## ఆచమ్యః

ఓం కేశవాయ స్వాహా
(ఉద్ధరిణిలోని నీటిని కుడి చేతిలోకి తీసుకుని చప్పుడు కాకుండా తాగవలెను)
ఓం నారాయణాయ స్వాహా
(ఉద్ధరిణిలోని నీటిని కుడి చేతిలోకి తీసుకుని చప్పుడు కాకుండా తాగవలెను)
ఓం మాధవాయ స్వాహా
(ఉద్ధరిణిలోని నీటిని కుడి చేతిలోకి తీసుకుని చప్పుడు కాకుండా తాగవలెను)

ఓం గోవిందాయ నమః

(నీటితో చేతిని కడుగుకొనవలెను)

విష్ణవే నమః

మధయసూదనాయ నమః

త్రివిక్రమాయ నమః

వామనాయ నమః

శ్రీధరాయ నమః

హృషీకేశాయ నమః

పద్మనాభాయ నమః

దామోదరాయ నమః

సంకర్షణాయ నమః

వాసుదేవాయ నమః

ప్రద్యుమ్నాయ నమః

అనిరుద్ధాయ నమః

పురుషోత్తమాయ నమః

అధోక్షజాయ నమః

నారసింహాయ నమః

అచ్యుతాయ నమః

జనార్దనాయ నమః

ఉపేంద్రాయ నమః

హరాయ నమః

శ్రీకృష్ణాయ నమః.

## భూతోచ్చాటనం

ఉత్తిష్టంతు భూత పిశాచాః ఏతే భూమి భారకాః

ఏతేషామ విరోధేన బ్రహ్మకర్మ సమారభే

(అక్షతలు వెనుకకు జల్లాలి. తర్వాత కుడిచేతితో ముక్కు మూసుకుని ప్రాణాయామం చేయాలి)

## ప్రాణాయామం

ఓం భూః, ఓం భువః, ఓం సువః, ఓం మహః, ఓం జనః, ఓం తపః, ఓం సత్యం,

ఓం తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్

ఓం అపోజ్యోతీరసో మృతం బ్రహ్మ భూర్భువస్సువరోం

## సంకల్పం

ఓం మమోపాత్త దురితక్షయ ద్వారా శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం, శుభేశోభన ముహూర్తే అద్యబ్రహ్మణ

ద్వితీయ పరార్థే శ్వేతవరాహకల్పే వైవస్వత మన్వంతరే, కలియుగే ప్రథమపాదే, జంబుద్వీపే, భరతవర్షే, భరత ఖండే మేరోర్దక్షిణ దిగ్భాగే శ్రీశైలస్య ఈశాన్య ప్రదేశే కృష్ణాగోదావర్యోః మధ్యప్రదేశే (ఆయా ప్రాంతాలకు మార్చుకోవాలి) అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన ప్రభవాది షష్టి సంవత్సరాణాం మద్యే శ్రీ మన్మథ నామ సంవత్సరే దక్షిణాయనే, వర్షఋతౌ, భాద్రపదమాసే, శుక్లపక్షే చతుర్థ్యాం తిథౌ గురు వాసరే, యుక్తాయాం, శుభనక్షత్రే, శుభయోగే, శుభకరణ ఏవంగుణ విశేషణ విశిష్టాయాం, శుభ తిథౌ, శ్రీమాన్......... (పేరు) గోత్రః ........(గోత్రము పేరు). నామధేయః శ్రీమతః .... (పేరు) గోత్రస్య....(గోత్రము పేరు) నామధేయస్య, ధర్మపత్నీ సమేతస్య అస్మాకం సహకుటుంబానాం క్షేమ, స్థైర్య, విజయ ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధ్యర్థం, ధర్మార్థ కామమోక్ష చతుర్విధ ఫల పురుషార్థ సిద్ధ్యర్థం, ఇష్టకామ్యార్థ సిద్ధ్యర్థం, మనోవాంఛాఫల సిద్ధ్యర్థం, సమస్త దురితోపశాంత్యర్థం, సమస్త మంగళావాప్త్యర్థం వర్షే వర్షే ప్రయుక్త వరసిద్ధి వినాయక చతుర్థీ ముద్దిశ్య, శ్రీ వరసిద్ధి వినాయక దేవతా ప్రీత్యర్థం కల్పోక్త ప్రకారేణ యావచ్ఛక్తి ధ్యానావాహనాది షోడసోపచార పూజాం కరిష్యే (నీళ్ళు తాకవలెను)

అదౌ నిర్విఘ్నేన పరిసమాప్త్యర్థం గణాధిపతి పూజాం కరిష్యే!

తదంగ కలశపూజాం కరిష్యే !

కలశం గంధ పుష్పాక్ష తైరభ్యర్చ్య తస్యోపరి హస్తం నిధాయ–

## కలశపూజ



కలశం గంధపుష్పాక్ష తై రభ్యర్చ్య

(కలశమునకు గంధపు బొట్లు పెట్టి అక్షతలద్ది లోపల నొక పుష్పము నుంచి తదుపరి ఆ పాత్రను కుడి చేతితో మూసి ఈ క్రింది మంత్రములను చదువవలెను.)

కలశస్య ముఖే విష్ణుః కంఠే రుద్ర స్సమాశ్రితః |
మూలే తత్ర స్థితో బహ్మా మధ్యే మాతృగణాః స్మృతాః ||
కుక్షౌతు సాగరాః సరే సప్తద్వీపా వసుంధరా |
ఋగ్వేదోథ యజుర్వేదః సామవేదో హ్యథర్వణః |

అంగైశ్చ సహితాః సర్వే కలశాంబు సమాశ్రితాః ||
ఆయాంతు దేవ పూజార్థం దురితక్షయకారకాః |
గంగే చ యమునే చైవ గోదావరి సరస్వతి |
నర్మదే సింధు కావేరి జలేస్మిన్ సన్నిధిం కురు ||
కలశోదకేన పూజాద్రవ్యాణి దేవమండప మాత్మానం చ సంప్రోక్ష్యః

(కలశమందలి జలమును చేతిలో పోసుకొని, పూజా వస్తువుల మీదను దేవుని మంటపము నందును తమ తలపైనను చల్లుకొనవలెను. )
తదంగతేన వరసిద్ధి వినాయక ప్రాణప్రతిష్ఠాపనం కరిష్యేః

ఇప్పుడు పసుపుతో వినాయకుడిని తయారు చేసుకోవాలి.

## మహా గణాధిపతి పూజ(పసుపు వినాయకుడి పూజ)



గణాంత్వాం గణపతిగ్ం హవామహే కవింకవీనా ముపమశ్రవస్తమం,
జ్యేష్టరాజం బహ్మణ, బహ్మణస్పత్యః ఆనస్శృణ్వ మాఅభి స్సీదసాదనం
శ్రీ మహాగణాధిపతయే నమః ధ్యానావాహనాది షోడశోపచార పూజాం కరిష్యే
(పూలు, అక్షతలు కలిపాలి)

శ్రీ మహాగణాధిపతయే నమః ధ్యాయామి, ధ్యానం సమర్పయమి (నమస్కరించవలెను)

ఆవాహయామి, ఆవాహనం సమర్పయామి (నీళ్ళు చల్లవలెను)

నవరత్న ఖచిత సింహాసనం సమర్పయామి (అక్షతలు వేయవలెను)

శ్రీ మహాగణాధిపతయే నమః పాదయోః పాద్యం సమర్పయామి (నీళ్ళు చల్లవలెను)

శ్రీ మహాగణాధిపతయే నమః హస్తయోః ఆర్ఘ్యం సమర్పయామి (నీళ్ళు చల్లవలెను)

ముఖే శుద్ధాచమనీయం సమర్పయామి శుద్ధోదకస్నానం సమర్పయామి (నీళ్ళు చల్లవలెను)

శ్రీ మహాగణాధిపతయే నమః వస్త్రయుగ్మం సమర్పయామి ( దూదితో చేసిన వస్త్రం లేదా పువ్వులు లేదా అక్షతలు చల్లవలెను)

శ్రీ మహాగణాధిపతయే నమః దివ్య శ్రీ చందనం సమర్పయామి (గంధం చల్లవలెను)

శ్రీ మహాగణాధిపతయే నమః గంధస్యోపరి అలంకరణార్థం అక్షతాన్ సమర్పయామి (అక్షతలు చల్లవలెను)

శ్రీ మహాగణాధిపతయే నమః పుష్పై పూజయామి  (ఈ క్రింది నామములు చదువుతూ పూలతో పూజించవలెను)

ఓం సుముఖాయ నమః

ఏకదంతాయ నమః

కపిలాయ నమః

గజకర్ణికాయ నమః

లంబోదరాయ నమః

వికటాయ నమః

విఘ్నరాజాయ నమః

గణాధిపాయ నమః

ధూమకేతవే నమః,

గణాధ్యక్షాయ నమః

ఫాలచంద్రాయ నమః

గజాననాయ నమః

వక్రతుండాయ నమః

శూర్పకర్ణాయ నమః

హేరంబాయ నమః

స్కందపూర్వజాయ నమః

ఓం సర్వసిద్ది ప్రదాయకాయ నమః

మహాగణాదిపతియే నమః



నానావిధ పరిమళ పత్ర పుష్పపూజాం సమర్పయామి.

మహాగణాధిపత్యేనమః ధూపమాఘ్రాపయామి  (అగరవత్తుల ధుపం చూపించవలెను.)

మహాగణాధిపత్యేనమః దీపం దర్శయామి (దీపాన్ని చూపించవలెను)

మహాగణాధిపత్యేనమః నైవేద్యం సమర్పయామి

(బెల్లం ముక్కని, అరటిపళ్ళని నైవేద్యం పెట్టాలి)

**వినాయక వ్రతకల్పం**

ఓం భూర్భువస్సువః ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్ సత్యంత్వర్తేన పరిషించామి అమృతమస్తు అమృతోపస్తరణమసి శ్రీ మహాగణాధిపతయే నమః గుడోపహారం నివేదయామి.

(అయిదుసార్లు ఎడమచేతితో కుడిచేతిని పట్టుకుని కుడిచేత్తో వినాయకుడికి నైవేద్యాన్ని చూపించాలి)

ఓం ప్రాణాయస్వాహా, ఓం అపానాయస్వాహా, ఓం వ్యానాయ స్వాహా
ఓం ఉదానాయ స్వాహా, ఓం సమానాయ స్వాహా, ఓం బ్రహ్మణే స్వాహా

మధ్యే మధ్యే పానీయం సమర్పయామి.

(నీరు వదలాలి)

హస్తౌ ప్రక్షాళయామి పాదౌ ప్రక్షాళయామి తాంబూలం సమర్పయామి, నీరాజనం దర్శయామి.
(తాంబూలము నిచ్చి కర్పూరమును వెలిగించి చూపవలెను)

ఓం గణానాంత్వ గణపతిగ్ హవామహే కవింకవీనాముపమశ్రవస్తవం
జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత అనశ్శృణ్వన్నూతిభి స్సీదసాదనమ్
శ్రీ మహాగణాదిపతయే నమః సువర్ణ మంత్రపుష్పం సమర్పయామి
ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి
అనయా మయా కృత యధాశక్తి పూజాయచ శ్రీ మహాగణాధిపతిః సుప్రీతః సుప్రసన్నో వరదో భవతు (అనుకొని నమస్కరించుకొని, దేవుని వద్ద గల అక్షతలు,పుష్పములు శిరస్సున ధరించవలెను.)

తదుపరి పసుపు గణపతిని కొద్దిగా కదిలించవలెను.

శ్రీ మహాగణాధిపతయే నమః యధాస్థానం ముద్వాసయామి.

# ప్రాణ ప్రతిష్ఠ



**ఆచమనం**

ఓం కేశవాయ స్వాహా (ఉద్ధరిణిలోని నీటిని కుడి చేతిలోకి తీసుకుని తాగవలెను)

ఓం నారాయణాయ స్వాహా (ఉద్ధరిణిలోని నీటిని కుడి చేతిలోకి తీసుకుని తాగవలెను)

ఓం మాధవాయ స్వాహా (ఉద్ధరిణిలోని నీటిని కుడి చేతిలోకి తీసుకుని తాగవలెను)

ఓం గోవిందాయ నమః (నీటితో చేతిని కడుగుకొనవలెను)

విష్ణవే నమః
మధయసూదనాయ నమః
త్రివిక్రమాయ నమః
వామనాయ నమః
శ్రీధరాయ నమః
హృషీకేశాయ నమః
పద్మనాభాయ నమః
దామోదరాయ నమః
సంకర్షణాయ నమః
వాసుదేవాయ నమః
ప్రద్యుమ్నాయ నమః
అనిరుద్ధాయ నమః
పురుషోత్తమాయ నమః
అధోక్షజాయ నమః
నారసింహాయ నమః
అచ్యుతాయ నమః
జనార్దనాయ నమః
ఉపేంద్రాయ నమః
హరాయ నమః
శ్రీకృష్ణాయ నమః.

**వినాయక వ్రతకల్పం**



తరువాత పీఠంలో ఉన్న వినాయక ప్రతిమకు పాదనమస్కారం చేస్తూ ఈ క్రింది మంత్రాలు చదవాలి.

అథః శ్రీ వరసిద్ధి వినాయక ప్రాణ ప్రతిష్టాపనం కరిష్యే

ఓం || అసునీతే పునరస్మాసు చక్షుః పునః ప్రాణ మిహనో ధేహి భోగమ్,
జ్యో కృశ్యేమ సూర్య ముచ్చరం త మనుమతే మృడయాన స్వస్తి.
అమృతం వై ప్రాణా అమృత మాపః ప్రాణానేవ యథాస్థాన ముపహ్వయతే.
స్వామిన్ సర్వజగన్నాథః యావత్పూజావసానకమ్ |
తావత్వం ప్రీతిభావేన బింబేస్మిన్ సన్నిధిం కురు ||

ఆవాహితో భవ, స్థాపితో భవ, సుప్రసన్నో భవ, వరదో భవ, అవకుంఠితో భవ, స్థిరాసనం కురు, ప్రసీద, ప్రసీద, ప్రసీద.

## పూజా విధానం

**ధ్యానం**

శ్లో. భవసంచిత పాపౌఘ విధ్వంసన విచక్షణం |
విఘ్నాంధకారభాస్వంతం విఘ్నరాజ మహం భజే ||
ఏకదన్తం శూర్పకర్ణం గజవక్త్రం చతుర్భుజం |
పాశాంకుశధరం దేవం ధ్యాయే త్సిద్ధివినాయకమ్ ||

ఉత్తమం గణనాథస్య వ్రతం సంపత్కరం శుభం |
భక్తాభీష్టప్రదం తస్మా ద్ధ్యాయేత్తం విఘ్ననాయకమ్ ||
ధ్యాయే ద్గజాననం దేవం తప్తకాంచనసన్నిభం |

చతుర్భుజం మహాకాయం సర్వాభరణభూషితమ్ ||
శ్రీ వరసిద్ధి వినాయకం ధ్యాయామి.



**ఆవాహనం**

శ్లో. అత్రా వి గచ్ఛ జగదంద్య సురరాజార్చితేశ్వర |
అనాథనాథ సర్జ్ఞ గౌరీగర్భసముద్భవ ||
శ్రీ వరసిద్ధి వినాయకం ఆవాహయామి.

**ఆసనం**

శ్లో. మౌక్తికైః పుష్పరాగైశ్చ నానారత్నై ర్విరాజితం |
రత్నసింహాసనం చారు ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్ ||
శ్రీ వరసిద్ధి వినాయకాయ ఆసనం సమర్పయామి.

**పాద్యం**

శ్లో. గజవక్త్ర నమస్తేస్తు సర్వాభీష్టప్రదాయక |
భక్త్యా పాద్యం మయాదత్తం గృహాణ ద్విందానన ||
శ్రీ వరసిద్ధివినాయకాయ పాద్యం సమర్పయామి

**అర్ఘ్యం**

శ్లో. గౌరీపుత్ర! నమస్తేస్తు శంకర ప్రియనందన !
గృహాణార్ఘ్యం మయా దత్తం గంధపుష్పాక్ష తైర్యుతం |
శ్రీవరసిద్ధివినాయకాయ అర్ఘ్యం సమర్పయామి.

**ఆచమనీయం**

శ్లో. అనాథనాథ సర్జ్ఞ గీర్వాణవరపూజిత |
గృహాణాచమనం దేవ! తుభ్యం దత్తం మయా ప్రభో ||
శ్రీ వరసిద్ధి వినాయకాయ ఆచమనీయం సమర్పయామి.



**మధుపర్కం**

శ్లో. దధిక్షీరసమాయుక్తం మధ్వాజ్యేన సమన్వితం |
మధుపర్కం గృహాణేదం గజవక్త్ర నమోస్తుతే ||
శ్రీ వరసిద్ధివినాయకాయ మధుపర్కం సమర్పయామి.

**పంచామృత స్నానం**

(పంచామృతాలనగా – 1. ఆవుపాలు 2. ఆవుపెరుగు 3. ఆవునెయ్యి 4. తేనే, లేక చెరకు రసము, 5. పంచదార లేదా ఫలోదకము, లేక పండ్ల రసము – వీటన్నిటితో వేరువేరుగా కాని, ఒకేసారిగా కాని స్నానము చేయించవలెను)

*పాలు*

ఓం ఆప్యాయస్వ సమేతుతే విశ్వత స్సోమవృష్ణ్య మ్భ, భవా వాజస్య సంగథే.

శ్రీ వరసిద్ధివినాయకాయం క్షీరేన స్నపయామి

*పెరుగు*

ఓం దధి క్రావ్ణో అకారి షం జిష్ణోర శ్వ స్య వాజినః సురభి నో ముఖా కరత్ప ణ ఆయోగ్గ్ షి తారి షత్.

శ్రీ వరసిద్ధివినాయకాయం దధ్నా స్నపయామి

*నెయ్యి*

ఓం శుక్రమసి, జ్యోతిరసి, తెజోసి దేవోవస్వితాత్పునః, త్వచ్ఛిద్రేనా పవిత్రేనా వసో సూర్యస్య రశ్మిభి.

శ్రీ వరసిద్ధివినాయకాయం ఆజ్యేన స్నపయామి

*తేనె*

ఓం మధువాతా ఋతాయతే మధుక్ష రన్తి సిన్ధవః మాధ్వీర్న స్సన్త్వో షధీః,

మధునక్త ముతో మధుమత్పార్థి వగ్గ్ రజః మధుద్యౌ రస్తు నః పితా

మధుమాన్నో వన స్పతిర్మధుమాం అస్తు సూర్యః మాధ్వీ ర్గావో భవస్తు వః.

శ్రీ వరసిద్ధివినాయకాయం మధునా స్నపయామి

*పంచదార*

ఓం స్వాదుపవస్వ దివ్యాయ జన్మనే స్వాదురింద్రాయ సుహోవేతునామ్నే,

స్వాదుమిత్రాయ వరునాయ వాయవే, బృహస్పతయే మధుమాగుం అదాభ్యః

శ్రీ వరసిద్ధివినాయకాయం శర్కరేణ స్నపయామి

మిగిలిన పంచామృతాలన్నింటినీ ఈ క్రింది శ్లోకం చెబుతూ అభిషేకం చేయాలి

శ్లో. స్నానం పంచామృతై ర్దేవ గృహాణ గణనాయక
అనాథనాథ ! సర్వజ్ఞ గీర్వాణాగణపూజిత
శ్రీ వరసిద్ధివినాయకాయం పంచామృతస్నానం సమర్పయామి.

**శుద్ధోదక స్నానం**

శ్లో. గంగాది సర్వతీర్థేభ్య ఆహృతై రమలైర్జలైః
స్నానం కురుష్వ భగవాన్ ఉమాపుత్ర నమోస్తుతే
శ్రీ వరసిద్ధివినాయకం శుద్ధోదక స్నానం సమర్పయామి.

**వస్త్రయుగ్మం**

శ్లో. రక్తవస్త్ర ద్వయం చారు దేవయోగ్యం చ మంగళం |
శుభప్రదం గృమాణత్వం లంబోదర హరాత్మజ ||

శ్రీ వరసిద్ధివినాయకాయ వస్త్రయుగ్మం సమర్పయామి.



**యజ్ఞోపవీతం**

శ్లో. రాజతం బహ్మసూత్రం చ కాంచనం చోత్తరీయకం
గృహాణ దేవ సర్వజ్ఞ భక్తానా మిష్టదాయక
శ్రీ వరసిద్ధివినాయకాయ యజ్ఞోపవీతం సమర్పయామి.

**గంధం**

శ్లో. చందనాగురుకర్పూర కస్తూరీకుంకుమాన్వితం
విలేపనం సురశ్రేష్ఠ! ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్
శ్రీ వరసిద్ధివినాయకం గంధాన్ ధారయామి.

**అక్షతలు**

శ్లో. అక్షతాన్ ధవళాన్ దివ్యాన్ శాలీయాన్ తండులాన్ శుభాన్
గృహాణ పరమానంద శంభుపుత్ర నమోస్తుతే
శ్రీ వరసిద్ధివినాయకాయ అలంకరణార్థం అక్షతాన్ సమర్పయామి.

**పుష్పం**

శ్లో. సుగన్ధాని చ పుష్పాణి జాజీకుందముఖానిచ
ఏకవింశతి పత్రాణి సంగృహాణ నమోస్తుతే
శ్రీ వరసిద్ధివినాయకం పుష్పైః పూజయామి.

## అథాంగ పూజా

ఓం గణేశాయ నమః పాదౌ పూజయామి ||
ఓం ఏకదంతాయ నమః గుల్ఫౌ పూజయామి ||
ఓం శూర్పకర్ణాయ నమః జానునీ పూజయామి ||

ఓం విఘ్నరాజాయ నమః జంఘే పూజయామి ||

ఓం అఖువాహనాయ నమః ఊరూ పూజయామి ||

ఓం హేరంబాయ నమః కటిం పూజయామి ||

ఓం లంబోదరాయ నమః ఉదరం పూజయామి ||

ఓం గణనాథాయ నమః హృదయం పూజయామి ||

ఓం స్థూలకంఠాయ నమః కంఠం పూజయామి ||

ఓం స్కందాగ్రజాయ నమః స్కంధౌ పూజయామి ||

ఓం పాశహస్తాయ నమః హస్తౌ పూజయామి ||

ఓం గజవక్త్రాయ నమః వక్త్రం పూజయామి ||

ఓం విఘ్నహంత్రే నమః నేత్రౌ పూజయామి ||

ఓం శూర్పకర్ణాయ నమః కర్ణౌ పూజయామి ||

ఓం ఫాలచంద్రాయ నమః లలాటం పూజయామి ||

సర్వేశరాయ నమః శిరః పూజయామి ||

ఓం విఘ్నరాజాయ నమః సర్వాణ్యంగాని పూజయామి. ||



## ఏక వింశతి పత్రపూజ

ఓం సుముఖాయ నమః మాచీపత్రం పూజయామి ||

ఓం గణాధిపాయ నమః బృహతీపత్రం పూజయామి ||

ఓం ఉమాపుత్రాయ నమః బిల్వపత్రం పూజయామి ||

ఓం గజాననాయ నమః దుర్వాయుగ్మం పూజయామి ||

ఓం హరసూనవే నమః దత్తూరపత్రం పూజయామి ||

ఓం లంబోదరాయ నమః బదరీపత్రం పూజయామి ||

ఓం గుహాగ్రజాయ నమః అపామార్గపత్రం పూజయామి ||

ఓం గజకర్ణకాయ నమః తులసీపత్రం పూజయామి ||

ఓం ఏకదంతాయ నమః చూతపత్రం పూజయామి ||

ఓం వికటాయ నమః కరవీర పత్రం పూజయామి ||

ఓం భిన్న దంతాయ నమః విష్ణుక్రాంతపత్రం పూజయామి ||

ఓం వటవే నమః దాడిమీ పత్రం పూజయామి ||

ఓం సర్వేశ్వరాయ నమః దేవదారుపత్రం పూజయామి ||

ఓం ఫాలచంద్రాయ నమః మరువకపత్రం పూజయామి ||

ఓం హేరంబాయ నమః సింధువారపత్రం పూజయామి ||

ఓం శూర్పకర్ణాయ నమః జాజీపత్రం పూజయామి ||

ఓం సురాగ్రజాయ నమః గండకీపత్రం పూజయామి ||


ఓం ఇభవక్త్రాయ నమః శమీపత్రం పూజయామి ||

ఓం వినాయకాయ నమః అశ్వత్థపత్రం పూజయామి ||

ఓం సుర సేవితాయ నమః అర్జునపత్రం పూజయామి ||

ఓం కపిలాయనమః అర్కపత్రం పూజయామి ||

ఓం శ్రీ గణేశ్వరాయ నమః ఏకవింశతి పత్రాణి పూజయామి ||



## దుర్వాయుగ్మ పూజ

ఓం గణాధిపాయ నమః దుర్వాయుగ్మేన పూజయామి||

ఓం ఉమాపుత్రాయ నమః దుర్వాయుగ్మేన పూజయామి||

ఓం అఖువాహనాయ నమః దుర్వాయుగ్మేన పూజయామి||

ఓం వినాయకాయ నమః దుర్వాయుగ్మేన పూజయామి||

ఓం ఈశ పుత్రాయ నమః దుర్వాయుగ్మేన పూజయామి||

ఓం సర్వసిద్ధిప్రదాయ నమః దుర్వాయుగ్మేన పూజయామి||

ఓం ఏకదంతాయ నమః దుర్వాయుగ్మేన పూజయామి||

ఓం ఇభవక్త్రాయ నమః దుర్వాయుగ్మేన పూజయామి||

ఓం మూషకవాహనాయ నమః దుర్వాయుగ్మేన పూజయామి||

ఓం కుమారగురవే నమః దుర్వాయుగ్మేన పూజయామి||

## అష్టోత్తర శతనామావళిః

ఓం గజాననాయ నమః
ఓం గణాధ్యక్షాయ నమః
ఓం విఘ్నారాజాయ నమః
ఓం వినాయకాయ నమః
ఓం ద్త్వెమాతురాయ నమః
ఓం ద్విముఖాయ నమః
ఓం ప్రముఖాయ నమః
ఓం సుముఖాయ నమః
ఓం కృతినే నమః
ఓం సుప్రదీపాయ నమః (10)
ఓం సుఖ నిధయే నమః
ఓం సురాధ్యక్షాయ నమః
ఓం సురారిఘ్నాయ నమః
ఓం మహాగణపతయే నమః
ఓం మాన్యాయ నమః
ఓం మహా కాలాయ నమః
ఓం మహా బలాయ నమః
ఓం హేరంబాయ నమః
ఓం లంబ జఠరాయ నమః
ఓం హ్రస్వ గ్రీవాయ నమః (20)
ఓం మహోదరాయ నమః
ఓం మదోత్కటాయ నమః
ఓం మహావీరాయ నమః
ఓం మంత్రిణే నమః
ఓం మంగళ స్వరాయ నమః
ఓం ప్రమధాయ నమః
ఓం ప్రథమాయ నమః
ఓం ప్రాజ్ఞాయ నమః
ఓం విఘ్నకర్త్రే నమః
ఓం విఘ్నహంత్రే నమః (30)
ఓం విశ్వ నేత్రే నమః
ఓం విరాట్పతయే నమః
ఓం శ్రీపతయే నమః
ఓం వాక్పతయే నమః
ఓం శృంగారిణే నమః
ఓం అశ్రిత వత్సలాయ నమః
ఓం శివప్రియాయ నమః
ఓం శీఘ్రకారిణే నమః
ఓం శాశ్వతాయ నమః
ఓం బలాయ నమః (40)
ఓం బలోత్థితాయ నమః
ఓం భవాత్మజాయ నమః
ఓం పురాణ పురుషాయ నమః
ఓం పూష్ణే నమః

ఓం పుష్కరోత్షిప్త వారిణే నమః
ఓం అగ్రగణ్యాయ నమః
ఓం అగ్రపూజ్యాయ నమః
ఓం అగ్రగామినే నమః
ఓం మంత్రకృతే నమః
ఓం చామీకర ప్రభాయ నమః (50)
ఓం సర్వాయ నమః
ఓం సర్వోపాస్యాయ నమః
ఓం సర్వ కర్త్రే నమః
ఓం సర్వనేత్రే నమః
ఓం సర్వసిద్ధి ప్రదాయ నమః
ఓం సర్వ సిద్ధయే నమః
ఓం పంచహస్తాయ నమః
ఓం పార్వతీనందనాయ నమః
ఓం ప్రభవే నమః
ఓం కుమార గురవే నమః (60)
ఓం అక్షోభ్యాయ నమః
ఓం కుంజరాసుర భంజనాయ నమః
ఓం ప్రమోదాయ నమః
ఓం మోదకప్రియాయ నమః
ఓం కాంతిమతే నమః
ఓం ధృతిమతే నమః
ఓం కామినే నమః
ఓం కపిత్థవన ప్రియాయ నమః
ఓం బ్రహ్మచారిణే నమః
ఓం బ్రహ్మరూపిణే నమః (70)
ఓం బ్రహ్మవిద్యాది దానభువే నమః
ఓం జిష్ణవే నమః
ఓం విష్ణుప్రియాయ నమః
ఓం భక్త జీవితాయ నమః
ఓం జిత మన్మథాయ నమః
ఓం ఐశ్వర్య కారణాయ నమః
ఓం జ్యాయసే నమః
ఓం యక్షకిన్నెర సేవితాయ నమః
ఓం గంగా సుతాయ నమః
ఓం గణాధీశాయ నమః (80)
ఓం గంభీర నినదాయ నమః
ఓం వటవే నమః
ఓం అభీష్ట వరదాయినే నమః
ఓం జ్యోతిషే నమః
ఓం భక్త నిథయే నమః
ఓం భావ గమ్యాయ నమః
ఓం మంగళ ప్రదాయ నమః
ఓం అవ్వక్తాయ నమః
ఓం అప్రాకృత పరాక్రమాయ నమః
ఓం సత్య ధర్మిణే నమః (90)
ఓం సఖయే నమః
ఓం సరసాంబు నిథయే నమః

| | |
|---|---|
| ఓం మహేశాయ నమః | ఓం విశ్వరక్షాకృతే నమః |
| ఓం దివ్యాంగాయ నమః | ఓం కళ్యాణ గురవే నమః |
| ఓం మణికింకిణీ మేఖాలాయ నమః | ఓం ఉన్మత్త వేషాయ నమః |
| ఓం సమస్త దేవతా మూర్తయే నమః | ఓం అపరాజితే నమః |
| ఓం సహిష్ణవే నమః | ఓం సమస్త జగదాధారాయ నమః |
| ఓం సతతోత్థితాయ నమః | ఓం సర్వైశ్వర్య ప్రదాయ నమః |
| ఓం విఘాత కారిణే నమః | ఓం ఆక్రాంత చిద చిత్రృభవే నమః |
| ఓం విశ్వగ్దృశే నమః (100) | ఓం శ్రీ విఘ్నేశ్వరాయ నమః (108) |

శ్రీవరసిద్ధివినాయకాయ నమః అష్టోత్తరశతనామపూజాం సమర్పయామి

**ధూపం**

శ్లో. దశాంగం గుగ్గులోపేతం సుగంధి సుమనోహరం |
ఉమాసుత నమస్తుభ్యం గృహాణ వరదో భవ ||
శ్రీవరసిద్ధివినాయకాయ నమః ధూపమాఘ్రాపయామి.

**దీపం**

శ్లో. సాజ్యం త్రివర్తి సంయుక్తం వహ్నినా ద్యోతితం మయా |
గృహాణ మంగళం దీపమీశపుత్ర నమోస్తుతే.
శ్రీవరసిద్ధివినాయకాయ నమః దీపం దర్శయామి.

**నైవేద్యం**

శ్లో. సుగంధాన్ సుకృతాంశ్చైవ మోదకాన్ ఘృతపాచితాన్ |
నైవేద్యం గృహ్యతాం దేవ చణముద్గైః ప్రకల్పితాన్ ||
శ్లో. భక్ష్యం భోజ్యం చ లేహ్యం చ చోష్యం పానీయ మేవచ |
ఇదం గృహాణ నైవేద్యం మయా దత్తం వినాయక |.
శ్రీవరసిద్ధివినాయకాయ నమః మహానైవేద్యం సమర్పయామి

(అయిదుసార్లు ఎడమచేతితో కుడిచేతిని పట్టుకుని కుడిచేత్తో వినాయకుడికి నైవేద్యాన్ని చూపించాలి)

ఓం ప్రాణాయస్వాహా, ఓం అపానాయస్వాహా, ఓం వ్యానాయ స్వాహా
ఓం ఉదానాయ స్వాహా, ఓం సమానాయ స్వాహా, ఓం బ్రహ్మణే స్వాహా

మధ్యే మధ్యే పానీయం సమర్పయామి.

(నీరు వదలాలి)

హస్తౌ ప్రక్షాళయామి పాదౌ ప్రక్షాళయామి

**తాంబూలం**

శ్లో. పూగీఫల సమాయుక్తం నాగవల్లీ దళైర్యుతం |
కర్పూర చూర్ణసంయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతామ్ ||
శ్రీవరసిద్ధివినాయకస్వామినే నమః తాంబూలం సమర్పయామి.
( వినాయకుడి పాదాల వద్ద మూడు తమలపాకులు, వక్కలు, అరటిపండు, దక్షిణ ఉంచాలి)

**సువర్ణపుష్పం**

శ్లో. సదానంద విఘ్నేశ పుష్కలాని ధనాని చ |
భూమ్యాం స్థితాని భగవన్ స్వీకురుష్వ వినాయక ||
శ్రీవరసిద్ధివినాయకాయ నమః సువర్ణపుష్పం సమర్పయామి.

**నీరాజనం**

శ్లో. ఘృతవర్తిసహస్రైశ్చ కర్పూరశకలైస్తథా |
నీరాజనం మయా దత్తం గృహాణ వరదో భవ ||
శ్రీవరసిద్ధివినాయకాయ నమః నీరాజనం సమర్పయామి.

నీరాజనానంతరం ఆచమనీయం సమర్పయామి.

**మంత్రపుష్పం**

శ్లో. గణాధిప నమస్తేస్తు ఉమాపుత్రాఘనాశన |
వినాయకేశతనయ సర్వసిద్ధిప్రదాయక.
ఏకదంతైక వదన తథా మూషికవాహన |
కుమారగురవే తుభ్య మర్పయామి సుమాంజలిమ్ ||
శ్రీవరసిద్ధివినాయకాయ నమః మంత్రపుష్పం సమర్పయామి.

**ఆత్మప్రదక్షిణం**

యానికానిచ పాపాని జన్మాంతర కృతానిచ | తాని తాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదే పదే ||
పాపోహం పాపకర్మాణాం పాపాత్మా పాప సంభవః | త్రాహిమాం కృపయా దేవ శరణాగతవత్సల||
అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ | తస్మాత్ కారుణ్యభావేన రక్ష రక్ష వినాయక ||
శ్రీవరసిద్ధివినాయకాయ నమః ఆత్మప్రదక్షిణ నమస్కారాం సమర్పయామి

**ప్రార్థన**

శ్లో. నమస్తుభ్యం గణేశాయ నమస్తే విఘ్ననాశన |
ఈప్సితం మే వరం దేహి పరత్ర చ పరాం గతిమ్ ||

శ్లో. వినాయక నమస్తుభ్యం సతతం మోదకప్రియ |
నిర్విఘ్నం కురు మే దేవ సర్వకార్యేషు సర్వదా ||

**సాష్టాంగ నమస్కారం**

(భుజం మీది కండువాని నడుముకి చుట్టుకుని సాష్టాంగ నమస్కారం చేయవలెను )

ఉరసా శిరసా దృష్ట్యా మనసా వచనా తథా పదభ్యాం కరాభ్యాం కర్ణాభ్యాం ప్రణమోష్టాంగ ముచ్యతే.

శ్రీవరసిద్ధివినాయకాయ నమః సాష్టాంగ నమస్కారాన్ సమర్పయామి

**పునఃపూజ**

ఛత్రమచ్ఛాదయామి – పుష్పములుంచవలెను.

చామరేణ వీజయామి – పుష్పములుంచవలెను.

నృత్యం దర్శయామి – పుష్పములుంచవలెను.

గీతం శ్రావయామి – పుష్పములుంచవలెను.

ఆందోళికానారోహయామి – పుష్పములుంచవలెను.

గజానారోహయామి – పుష్పములుంచవలెను.

అశ్వనారోహయామి – పుష్పములుంచవలెను.

సమస్త రాజోపచార దేవోపచార,శక్తోపచార పూజాన్ సమర్పయామి

**అపరాధ క్షమాపణ**

అపరాధ సహస్రాణి క్రియంతే హర్నిశం మయా దాసోయ మితి మాం మత్వా, క్షమస్వ గణనాయక

ఆవాహనం న జానామి, న జానామి విసర్జనం, పూజాం చైవ న జానామి, క్షమ్యతాం గణనాయక

శ్రీవరసిద్ధివినాయకాయ నమః అపరాధ నమస్కారాన్ సమర్పయామి

(రెండు చేతులు జోడించి వినాయకుడికి నమస్కరించి చెంపలు వేసుకోవాలి)

తరువాత ఈ క్రింది మంత్రాలను చెబుతూ అక్షతలను నీటిలో వదిలిపెట్టాలి

అనేన మయకృతేన కల్పోక్త ప్రకారేణ గకార గణపతి అష్టోత్తర శతనామ సహిత యావచ్ఛక్తి ధ్యానావాహనాది షోడశోపచార పూజనేన భగవాన్ సర్వాత్మకః శ్రీవరసిద్ధివినాయక సుప్రీతః సుప్రసన్నః వరదో భవతు

**ఉద్వాసన**

యజ్ఞేన యజ్ఞ మయజంత దేవాః తాని ధర్మాణి ప్రథమా న్యాసన్

తే హ నాకం మహిమాన స్సచంతే యత్ర పూర్వే సాధ్యాస్సంతి దేవాః.

(అని చెప్పి దేవుని ఈశాన్య దిశగా కదపవలెను.)

పూజావిధానం సంపూర్ణం.

**నిమజ్జన విధి**

భక్తులు తమ సౌలభ్యం ప్రకారం ఒకరోజు లేదా మూడు రోజులు లేదా నవరాత్రులు పూజ చేసుకోవచ్చు. ఏ రోజైతే పూజ ఆపి, వినాయక ప్రతిమని తొలగించాలని నిర్ణయించుకుంటారో అప్పుడు, విగ్రహాన్ని దగ్గర్లోని బావిలోగాని చెరువులోగాని, నదిలో గాని నిమజ్జనం చేయాలి. ఇవేవీ అందుబాటులో లేకపోతే వినాయక ప్రతిమని బకెట్ నీళ్ళలో ముంచి, మట్టి కరిగిపోయాక ఆ నీటిని మొక్కలకు పోయాలి.

**పునరాచమనం**

ఓం కేశవాయ స్వాహా

(ఉద్ధరిణిలోని నీటిని కుడి చేతిలోకి తీసుకుని చప్పుడు కాకుండా తాగవలెను)

ఓం నారాయణాయ స్వాహా

(ఉద్ధరిణిలోని నీటిని కుడి చేతిలోకి తీసుకుని చప్పుడు కాకుండా తాగవలెను)

ఓం మాధవాయ స్వాహా
(ఉద్ధరిణిలోని నీటిని కుడి చేతిలోకి తీసుకుని చప్పుడు కాకుండా తాగవలెను)
ఓం గోవిందాయ నమః
(నీటితో చేతిని కడుగుకొనవలెను)

విష్ణవే నమః
మధయసూదనాయ నమః
త్రివిక్రమాయ నమః
వామనాయ నమః
శ్రీధరాయ నమః
హృషీకేశాయ నమః
పద్మనాభాయ నమః
దామోదరాయ నమః
సంకర్షణాయ నమః
వాసుదేవాయ నమః
ప్రద్యుమ్నాయ నమః
అనిరుద్ధాయ నమః
పురుషోత్తమాయ నమః
అధోక్షజాయ నమః
నారసింహాయ నమః
అచ్యుతాయ నమః
జనార్దనాయ నమః
ఉపేంద్రాయ నమః
హరాయ నమః
శ్రీకృష్ణాయ నమః.



## వినాయకుని దండకము

శ్రీ పార్వతీపుత్ర లోకత్రయీస్తోత్ర సత్పుణ్య చారిత్ర భద్రేభవక్త్రా మహాకాయ కాత్యాయనీనాథ సంజాత స్వామీ శివా సిద్ధివిఘ్నేశ నీ పాదపద్మంబులన్ నీదుకంఠంబు నీబొజ్జ నీమోము నీ మౌళి బాలేందుఖండంబు నీనాల్గు హస్తంబులు న్నీకరాళంబు నీ పెద్దవక్త్రంబు దంతంబు నీ పాద హస్తంబు లంబోదరంబున్ సదామూషికాశ్వంబు నీ మందహాసంబు నీ చిన్ని తొండంబు నీ గుజ్జు రూపంబు నీ శూర్పకర్ణంబు నీ నాగయజ్ఞోపవీతంబు నీ భవ్యరూపంబు దర్శించి హర్షించి సంప్రీతి మ్రొక్కంగ శ్రీగంధమున్ గుంకుమం బక్షతల్ జాజులున్ చంపకంబుల్ తగన్ మల్లెలున్ మొల్లలు న్మంచి

చేమంతులున్ తెల్ల గన్నేనరులున్ మంకెనల్ పొన్నలున్ పువ్వులున్మంచి దూర్వంబులం దెచ్చి శాస్త్రోక్తరీతి న్సమర్పించి పూజించి సాష్టాంగమున్ జేసి విఘ్నేశ్వరా నీకు టెంకాయ పొన్నంటి పండ్లున్ మరిస్మంచివౌ ఇక్షుఖండంబులున్ రేగుబండ్లప్పడాల్ వడల్ నేతి బూరెల్ మరిన్ గోధుమప్పంబుల్ న్వడల్ పున్గులన్ గారెలున్ చొక్కమౌ చల్మిడిన్ బెల్లమున్ తేనెయుం జున్ను బాలాజ్యమున్నాను బియ్యంబు చామ్రంబు బిల్వంబు కుడుముల్ వడపప్పు పానకంబున్ మేల్ బంగరున్ బళ్లెమందుంచి నైవేద్యమునర్పించి నీరాజనంబున్ నమస్కారముల్జేసి విఘ్నేశ్వరా నిన్ను బూజింపకే యన్యదైవంబులన్ బ్రార్థన ల్చేయుటల్ కాంచనం బొల్లకే యిన్ముదా గోరుచందంబు గాదే! మహాదేవ యో భక్తమందార యో సుందరకార యో భాగ్య గంభీర యో దేవచూడామణీ లోకరక్షామణి బంధుచింతామణి స్వామి నిన్నెంచ నేనంత నీ దాస దాసాది దాసుండ శ్రీ దొంత రాజాన్వయుండ రామాభిధానుండ నన్నిప్పుడు చేపట్టి సుశ్రేయునిం జేసి శ్రీమంతుగన్ జూచి హృత్పద్మ సింహాసనారూఢతన్ నిల్చి కాపాడుటే కాదయ నిన్ గొల్చి ప్రార్థించు భక్తాళికిన్ కొంగు బంగారమై కంటికిన్ రెప్పవై బుద్ధియున్ విద్యయున్ పాడియున్ బుత్రపౌత్రాభివృద్ధిన్ దగన్ గల్గగా జేసి పోషించు మంటిన్ గృపన్ గావుమంటిన్ మహాత్మా యివే వందనంబుల్ శ్రీగణేశా నమస్తే నమస్తే నమః

## విఘ్నేశ్వరుని మంగళ హారతులు

శ్రీ శంభుతనయునకు సిద్ధిగణనాథయనకు వాసిగల దేవతా వంద్యునకును – ఆనరస విద్యలకు ఆదిగురువైనట్టి భూసురోత్తమ లోకపూజ్యునకును – జయ మంగళం ||

నేరేడు మారేడు నెలవంక మామిడి దుర్వార చెంగల్వ ఉత్తరేణు వేఱువేఱుగ దెచ్చి వేడ్కతోబూజింతు పర్వమున దేవగణపతికి నిపుడు జయ మంగళం ||

సుస్థిరముగా భాద్రపద శుద్ధచవితియందు పొసగ సజ్జనులచే పూజ గొనుచు శశి జూడరాదన్న జేకొంటి నొక వ్రతము పర్వమున దేవగణపతికి నిపుడు జయ మంగళం||

ఓ బొజ్జ గణపయ్య నీ బంటు నేనయ్య ఉండ్రాళ్లమీదికి దండు పంపు |కమ్మని నెయ్యియును కడయ ముద్దపప్పును బొజ్జవిరుగగ దినుచు పోరలుకొనుచు – జయ మంగళం||

వెండి పళ్ళెములోన వేయివేల ముత్యాలు కొండలుగ నీలములు కలయబోసి మెండగను హారమును మెదనిండ వేసుకొని దండిగ నీకిత్తు ధవళారతి – జయ మంగళం||



పువ్వులను నిను గొల్తు గంధాల నిను గొల్తు కస్తూరిని |ఎప్పుడు నిను గొల్తు ఏకచిత్తమ్మున
పర్వమున దేవగణపతి నిపుడు జయ మంగళం||
ఏకదంతంబున ఎల్లగజవదనంబు బాగైన తొండంబు వలపు కడుపు |జోకయిన
మూషికము పరగునెక్కాడుచు భవ్యుడగు దేవగణపతికి నిపుడు జయ మంగళం||

మంగళము మార్తాండతేజునకు మంగళము సర్వజ్ఞవందితునకు |మంగళము ముల్లోక మహితసంచారునకు మంగళము దేవగణపతికి నిపుడు జయ మంగళం నిత్య శుభ మంగళం||

## వినాయక వ్రత కథ (సరళ వచనంలో)

సూత మహాముని శౌనకుడు మొదలైన మునులకు విఘ్నేశ్వరుడు పుట్టిన విధానం, ఆ రోజు చంద్రుడిని ఎందుకు చూడకూడదు అనే విషయాలను వివరించటం మొదలుపెట్టాడు. ఒకప్పుడు ఏనుగు రూపంలో వున్న గజాసురుడు అనే రాక్షస రాజు పరమ శివుడిని గురించి తీవ్ర తపస్సు చేయటం ప్రారంభించాడు. అతని తపస్సుకు మెచ్చి పరమశివుడు ప్రత్యక్షమై ఏదైనా వరం కోరుకోమన్నాడు.



అప్పుడు గజాసురుడు "స్వామీ, మీరు ఎప్పుడూ నా ఉదరం లోపలే ఉండాలి" అని కోరుకున్నాడు. మహేశ్వరుడు అతని కోరిక తీర్చేందుకు గజాసురుడి పొట్ట లోపలికి ప్రవేశించి అక్కడే ఉండసాగాడు.

ఇదిలా వుంటే, కైలాసంలో వున్న పార్వతీదేవి భర్త జాడ తెలియక అన్ని చోట్లా వెతుకుతూ కొంతకాలానికి శివుడు గజాసురుడి పొట్టలో ఉన్నాడని తెలుసుకుంది. కానీ, శివుడిని ఏ విధంగా బయటకు రప్పించాలో తెలియక ఎంతో బాధపడి, చివరికి విష్ణుమూర్తిని ప్రార్థించి, తన భర్త విషయం చెప్పింది.

''ఓ మహానుభావా, పూర్వం భస్మాసురుని బారినుంచి నా భర్తని కాపాడి నాకు ఇచ్చావు. ఇప్పుడు కూడా ఏదైనా ఉపాయం ఆలోచించు'' అని కన్నీళ్ళు కార్చింది. విష్ణుమూర్తి పార్వతీ దేవిని ఓదార్చి పంపేశాడు.

అప్పుడు శ్రీహరి బహ్మ మొదలైన దేవతలను పిలిచి గజాసురుని చంపేందుకు గంగిరెద్దులను ఆడించేవాడిగా వెళ్ళటమే సరైనది అని నిర్ణయించాడు. శివుడి వాహనం నందిని ఒక గంగిరెద్దుగా చేసి, బహ్మ మొదలైన దేవతలచేత తలకొక వాయిద్యం ఇచ్చాడు. తాను చిరు గంటలు, సన్నాయి తీసుకుని గజాసురుడు వుండే గజాసురపురం దగ్గరకు వెళ్ళాడు. అక్కడ గజాసురుడి ఎదురుగా నందిని చక్కగా ఆడించాడు. ఆ గంగిరెద్దు ఆట చూచి గజాసురుడు ఆనందం పొంది, ''మీకు ఏం కావాలో కోరుకోండి. నేను ఇస్తాను'' అని అన్నాడు.

అప్పుడు శ్రీహరి ''ఇది శివుడి వాహనం నంది. శివుడిని వెదికేందుకే వచ్చింది కాబట్టి శివుడిని ఇవ్వు'' అని కోరాడు.

ఆ మాటలకు నిర్ఘాంతపోయిన గజాసురుడు గంగిరెద్దులను ఆడించేందుకు వచ్చిన వాడు శ్రీహరి అని తెలుసుకుని, తనకు చావు తప్పదని గ్రహించాడు. అప్పుడు తన పొట్టలోపల వున్న శివుడిని ''నా శిరస్సు అందరికీ పూజనీయంగా వుండాలి. నా చర్మం నువ్వు ధరించాలి'' అని కోరుకున్నాడు. తర్వాత తనను చంపేందుకు శ్రీహరికి అనుమతి ఇచ్చాడు. నంది తన కొమ్ములతో గజాసురుడి పొట్ట చీల్చగా, లోపలనుంచి శివుడు బైటకు వచ్చాడు.

హరి శివుడితో ''చెడ్డవారికి ఇలాంటి వరాలు ఇవ్వకూడదు. ఇస్తే పాముకు పాలు పోసినట్టే అవుతుంది'' అని చెప్పాడు.

తర్వాత బహ్మ, ఇతర దేవతలకు వీడ్కోలు పలికి తాను కూడా వైకుంఠానికి వెళ్ళిపోయాడు. శివుడు కైలాసానికి వెళ్ళిపోయాడు.

# వినాయకుడి పుట్టుక

కైలాసంలో వున్న పార్వతీదేవి శివుడు వస్తున్నాడన్న వార్త విని తల స్నానం చేయాలని నిర్ణయించుకుని నలుగు పిండితో ఒక పిల్లవాడిని తయారు చేసింది. అతనికి ప్రాణం పోసి గుమ్మం ముందు కాపలా వుంచింది. స్నానం చేసిన తర్వాత నగలతో అలంకరించుకుని శివుడి కోసం ఎదురు చూడటం మొదలుపెట్టింది.

ఇది ఇలా వుండగా, శివుడికి లోపలికి వస్తుండగా గుమ్మంలో వున్న పిల్లవాడు అడ్డు చెప్పాడు. కోపం తెచ్చుకున్న శివుడు త్రిశూలంతో ఆ బాలుడి కంఠం నరికాడు.

లోపలికి వెళ్ళిన శివుడికి పార్వతీదేవి ఎదురువచ్చి పూజించి, కూర్చోబెట్టి మాట్లాడుతుండగా గుమ్మంలో వున్న బాలుడి ప్రసక్తి వచ్చింది. అప్పుడు శివుడు తాను చేసిన పనికి బాధపడి, తాను



తీసుకు వచ్చిన గజాసురుడి శిరస్సును ఆ బాలుడికి అతికించి ప్రాణం పోశాడు. అతనికి 'గజాననుడు' అనే పేరు పెట్టి, పెంచుకోవటం ప్రారంభించారు.

గజాననుడు కూడా భక్తితో తల్లి తండ్రులకు సేవలు చేయసాగాడు. అనింద్యుడు అనే ఎలుకను వాహనంగా చేసుకుని తిరగటం మొదలుపెట్టాడు. కొంతకాలానికి పార్వతీ పరమేశ్వరులకు కుమారస్వామి పుట్టాడు. అతడు మహావీరుడు. నెమలి అతని వాహనము.



# విఘ్నేశాధిపత్యము

ఒకరోజు దేవతలు, మునులు, మానవులు పరమేశ్వరుని సేవించి, "విఘ్నములకు ఒక అధిపతిని ఇవ్వండి" అని కోరారు. తాను పెద్దవాడిని కాబట్టి ఆ నాయకత్వ పదవి తనకే వుండాలని గజాననుడు కోరాడు. గజాననుడు పొట్టిగా వుంటాడు, తగిన అర్హతలు లేవు కాబట్టి అధిపత్యం తనకే ఇవ్వాలని కుమారస్వామి తండ్రిని కోరాడు.

శివుడు వారితో "మీలో ఎవరు మూడు లోకాల్లోని పుణ్య నదుల్లో స్నానం చేసి ముందుగా నా దగ్గరికి వస్తారో వారికి ఆ ఆధిపత్యం ఇస్తాను" అని చెప్పాడు. కుమారస్వామి తన నెమలి వాహనం మీద ఎక్కి వేగంగా ముల్లోకాలూ తిరగటానికి వెళ్లిపోయాడు. గజాననుడు బాధపడుతూ తండ్రి దగ్గరికి వెళ్ళి నమస్కరించి "అయ్యా, నా గురించి తెలిసి కూడా ఈ విధంగా చెప్పటం మీకు సరైనదా? మీ పాద సేవకుడిని. నా యందు దయ చూపి తగిన ఉపాయం చెప్పండి" అని వేడుకున్నాడు.



శివుడు "నారాయణ మంత్రం జపిస్తూ మూడు సార్లు తల్లిదండ్రుల చుట్టూ ప్రదక్షిణం చేయాలి. ఇది అన్ని తీర్థాలలో తిరిగిన స్నాన ఫలితాన్ని ఇస్తుంది" అని చెప్పాడు. వినాయకుడు అదే విధంగా చేశాడు. ఆ మంత్ర ప్రభావం వల్ల గంగానదిలో స్నానమాడేందుకు వెళ్ళిన కుమారస్వామికి తనకంటే ముందుగానే గజాననుడు ఆ నదిలో స్నానమాడి తనకు ఎదురుగా వస్తున్నట్టు అనిపించింది. అతనికి మూడు కోట్ల ఏభై లక్షల నదుల్లో కూడా తనకంటే ముందుగానే గజాననుడు స్నానం చేస్తున్నట్టు కనిపించాడు. ఇది చూసి ఆశ్చర్యపోయి, కైలాసానికి వెళ్ళి తండ్రి దగ్గర వున్న అన్నను చూసి, నమస్కరించి, తన బలాన్ని తిట్టుకుని "తండ్రీ, అన్నగారి మహిమ తెలియక ఆ విధంగా అన్నాను. క్షమించి ఆ ఆధిపత్యం అన్నగారికే ఇవ్వండి" అని ప్రార్థించాడు.

భాద్రపద శుద్ధ చతుర్థి రోజున పరమేశ్వరుడు గజాననుడికి విఘ్నాధిపత్యం ఇచ్చాడు. ఆ రోజు అన్ని దేశముల వాళ్ళూ విఘ్నేశ్వరుడికి తమ స్థాయిని బట్టి కుడుములు, మిగిలిన పిండి వంటలు, కొబ్బరికాయలు, పాలు, తేనె, అరటి పళ్ళు, పానకము, వడపప్పు మొదలైనవి సమర్పించి పూజించారు. విఘ్నేశ్వరుడు సంతోషపడి కుడుములు కొన్ని తిని, కొన్ని తన వాహనం అనింద్యుడికి ఇచ్చి, కొన్ని చేతిలో పట్టుకుని, నిదానంగా సూర్యాస్తమయం అవుతుండగా కైలాసానికి వెళ్ళాడు.

తల్లిదండ్రులకు నమస్కారం చేయబోగా పొట్ట భూమికి తగిలింది కానీ, చేతులు మాత్రం భూమి మీద ఆనలేదు. అతి కష్టం మీద చేతులు ఆన్చినా నమస్కారం మాత్రం చేయలేకపోయాడు. ఈ విధంగా గణపతి కష్టాలు పడుతుండగా శివుడి తలమీద వున్న చంద్రుడు పగలబడి, ఎగతాళిగా నవ్వాడు. 'రాజదృష్టి సోకితే, రాళ్ళు కూడా నుగ్గవుతాయి' అన్న సామెత ప్రకారం వినాయకుడి పొట్ట పగిలి లోపల వున్న కుడుములు మొదలైనవి చుట్టుపక్కల దొర్లాయి. వెంటనే వినాయకుడు మరణించాడు.

పార్వతి ఏడుస్తూ చంద్రుడిని చూసి "పాపాత్ముడా! నీ దృష్టి తగిలి నా కుమారుడు మరణించాడు. కాబట్టి నిన్ను చూసిన వాళ్ళు పాపాత్ములై నీలాపనిందలు పొందుతారు" అని శపించింది.

## ఋషిపత్నులకు నీలాపనిందలు

అదే సమయంలో సప్త మహర్షులు యజ్ఞం చేస్తూ తమ భార్యలతో అగ్ని ప్రదక్షిణం చేస్తున్నారు. అగ్నిదేవుడు ఋషి పత్నులను చూసి మోహించి, మహర్షులు తనను శపిస్తారేమో అనే భయంతో రోజు రోజుకూ బలహీనంగా మారిపోవనారంభించాడు. అది అగ్ని భార్య స్వాహాదేవి గ్రహించి అరుంధతీ రూపం తప్ప, మిగిలిన ఋషి పత్నుల రూపం ధరించి భర్తకు సంతోషం కలిగించింది. ఋషులు తమ భార్యల రూపంలో వున్న స్వాహా దేవిని చూసి తమ భార్యలే అనుకుని భ్రమపడి వారిపై కోపం తెచ్చుకున్నారు.



పార్వతి ఇచ్చిన శాపం ఫలితంగానే ఋషి పత్నులకు ఈ నీలాపనింద కలిగింది. దేవతలు, మునులు, ఋషి పత్నులు ఈ నీలాపనిందలను గూర్చి బ్రహ్మకి తెలిపారు. అతడు సర్వజ్ఞుడు కావటంతో అగ్ని దేవుడి భార్యే ఋషి పత్నుల రూపం దాల్చిందని తెలుసుకుని సప్త ఋషులను సమాధానపరిచి వారితో కూడా తాను కైలాసానికి వెళ్ళి ఉమామహేశ్వరులను సేవించి, చనిపోయిన విఘ్నేశ్వరుని బతికించాడు. దాంతో పార్వతీ పరమేశ్వరులు ఎంతో సంతోషించారు.

అప్పుడు దేవతలు, మిగిలినవాళ్ళు "పార్వతీ, నువ్వు ఇచ్చిన శాపం వల్ల అన్ని లోకాలలో వున్న వారికి కీడు జరుగుతోంది. కాబట్టి దానిని ఉపసంహరించు" అని ప్రార్థించారు. వారి ప్రార్ధనలకు సంతోషించిన పార్వతి సంతోషంతో కుమారుని దగ్గరకు తీసుకుని ముద్దాడి "ఏ రోజున వినాయకుని చూసి చంద్రుడు నవ్వాడో ఆ ఒక్క రోజు మాత్రము చంద్రుని చూడకూడదు" అని చెప్పింది.

అప్పుడు బ్రహ్మ, మొదలైన దేవతలు సంతోషిస్తూ తమ నివాసాలకు వెళ్ళిపోయారు. భాద్రపద శుద్ధ చతుర్థి నాడు మాత్రం చంద్రుని చూడకుండా జాగ్రత్త తీసుకుని సుఖంగా వున్నారు. ఈ విధంగా కొంతకాలం గడిచింది.

# శమంతకోపాఖ్యానము

ద్వాపరయుగంలో ద్వారకావాసి అయిన శ్రీకృష్ణుని నారదుడు దర్శించి, ప్రార్థించి మాట్లాడుతూండగా "స్వామీ, సాయంకాలం అయింది. ఈ రోజు వినాయక చతుర్థి కాబట్టి పార్వతీదేవి శాపం వల్ల చంద్రుడిని చూడకూడదు. నేను నా ఇంటికి వెళ్తాను, అనుమతించండి" అని గతంలో జరిగినదంతా చెప్పి స్వర్గానికి వెళ్ళిపోయాడు.

అప్పుడు శ్రీ కృష్ణుడు ఆ రోజు రాత్రి చంద్రుడిని చూడకూడదని పట్టణంలో చాటింపు వేయించాడు. శ్రీ కృష్ణుడు క్షీర ప్రియుడు కావటంతో ఆ రోజు రాత్రి ఆకాశం వేపు చూడకుండా పశువులశాలకు వెళ్ళి పాలు పితుకుతూ పాలలో చంద్రుడి ప్రతిబింబం చూసి "ఆహా! నాకు ఎలాంటి అపనింద రానుందో" అని అనుమానించటం ప్రారంభించాడు.



కొన్నాళ్ళకు సత్రాజిత్తు సూర్యవరంతో శమంతకమణిని సంపాదించి శ్రీ కృష్ణుడిని చూడటానికి ద్వారకకు వచ్చాడు. శ్రీ కృష్ణుడు అతనికి మర్యాద చేసి ఆ మణిని తనకు ఇవ్వమని అడిగాడు. అప్పుడు సత్రాజిత్తు "ఇది రోజుకు ఎనిమిది బారువుల బంగారం ఇస్తుంది. దీనిని ఏ ఆప్తునికైనా ఏ తెలివితక్కువవాడు ఇవ్వడు" అన్నాడు. శ్రీ కృష్ణుడు ఊరుకున్నాడు.

ఒకరోజు సత్రాజిత్తుని తమ్ముడు ప్రసేనుడు శమంతకమణిని కంఠానికి ధరించి వేటాడేందుకు అడవికి వెళ్ళగా అక్కడ ఒక సింహం ఆ మణిని మాంసం అనుకుని ప్రసేనుడిని చంపింది. ఆ సింహం ఆ మణిని తీసుకుపోతుండగా, ఒక భల్లూకం ఆ సింహాన్ని చంపి, ఆ మణిని తీసుకుని తాను వుండే కొండ బిలానికి వెళ్ళి, తన కుమార్తె జాంబవతికి ఆటవస్తువుగా ఇచ్చింది.

మరునాడు సత్రాజిత్తు తమ్ముడి మృతి వార్త విని "నేను ఆ మణిని ఇవ్వలేదని శ్రీ కృష్ణుడు నా తమ్ముడిని చంపి రత్నం అపహరించాడు" తన పట్టణంలో చాటింపు వేయించాడు.

శ్రీ కృష్ణుడు అది విని ఆ రోజు పాలలో చంద్రుడిని చూసినందువల్లే ఈ నింద వచ్చింది అని భావించి, దానిని తొలగించుకొనేందుకు బంధు మిత్రులతో కలిసి అరణ్యంలో వెతకగా ఒక చోట ప్రసేనుడి కళేబరం, సింహపు కాలి జాడలు, భల్లూకం కాలిజాడ కనిపించాయి. వాటిని అనుసరించి

పోతూ ఒక పర్వత గుహ ద్వారంలో పరివారాన్ని వదిలి తానొక్కడే లోపలికి వెళ్ళి, అక్కడ ఉయ్యాలకి కట్టబడి వున్న మణిని తీసుకుని తిరిగి వచ్చుచుండగా, అది చూసి వింతమనిషి వచ్చాడు అంటూ జాంబవతి కేకలు వేసింది.

అంతలో జాంబవంతుడు రోషంగా అక్కడికి వచ్చి, అరుస్తూ, గోళ్లతో గుచ్చుతూ శ్రీకృష్ణుడిపై యుద్ధం ప్రారంభిచాడు.

శ్రీ కృష్ణుడు అతనిని కింద పడదోసి భీకర యుద్ధం ప్రారంభించాడు. ఆ విధంగా మొత్తం 28 రోజులు పోట్లాడారు.

చివరకు జాంబవంతుడు శక్తిహీనుడై తనతో పోట్లాటకు దిగినవాడు రావణసంహారి అయిన శ్రీరామ చంద్రుడేనని అర్ధం చేసుకుని, నమస్కరించి "దేవాదిదేవా! ఆర్త జన రక్షకా! నిన్ను త్రేతాయుగంలో రావణాది దుష్ట రాక్షసులను చంపేందుకు వచ్చిన శ్రీరామచంద్రుడని అర్ధం చేసుకున్నాను. అప్పుడు నన్ను మీరు ఒక వరం కోరుకోమన్నారు. నేను తెలివితక్కువగా మీతో ద్వంద్వ యుద్ధం చేయాలని కోరుకున్నాను. త్వరలో అది జరుగుతుందని మీరు చెప్పారు. అది మొదలు మీ నామస్మరణ చేస్తూ అనేక యుగాలు గడుపుతూ వచ్చాను. మీరు ఇప్పుడు నా నివాసానికి వచ్చి నా కోరిక నెరవేర్చారు. నా శరీరం అంతా శిథిలం అయింది. ప్రాణాలు త్వరలో పోనున్నాయి.



జీవితేచ్ఛ నశించింది. నా అపచారములు క్షమించి నన్ను కాపాడు. నీకంటే నాకు వేరే దిక్కు లేదు" అంటూ ప్రార్ధించాడు.

అప్పుడు శ్రీ కృష్ణుడు దయతో జాంబవంతుడిని తన చేతితో నిమిరి "జాంబవంతా! శమంతక మణిని దొంగిలించానని నాపై వచ్చిన అపనింద తొలగించుకోవటం కోసమే వచ్చాను కాబట్టి మణిని నాకు ఇవ్వు. నేను వెళ్ళిపోతాను" అని చెప్పాడు.

అప్పుడు జాంబవంతుడు శ్రీ కృష్ణునికి మణితో పాటు, తన కుమార్తెను కూడా ఇచ్చాడు. తన ఆలస్యం వల్ల ఆందోళన చెందుతున్న బంధువులతో, సైన్యంతో, మణితో, జాంబవతితో కలిసి తన నగరానికి వెళ్ళాడు. సత్రాజిత్తును పిలిపించి, అందరిని పిలిచి జరిగినదంతా వివరించి, మణిని ఇచ్చాడు. అప్పుడు సత్రాజిత్తు "అయ్యో, లేనిపోని నింద మోపి దోషానికి పాల్పడ్డాను" అని

విచారించాడు. మణితో పాటుగా తన కుమార్తె సత్యభామను కూడా ఇచ్చి, తన తప్పు క్షమించమని వేడుకున్నాడు.

శ్రీ కృష్ణుడు ఒక శుభ ముహూర్తంలో జాంబవతీ, సత్యభామలను వివాహమాడాడు. అప్పుడు దేవతలు, మునులు శ్రీ కృష్ణుడిని స్తుతించి "మీరు సమర్ధులు కాబట్టి నీలాపనింద పోగొట్టుకున్నారు. మాలాటి వారు ఏమి చేయగలరు?" అని ప్రార్థించారు.

అప్పుడు శ్రీ కృష్ణుడు "భాద్రపద శుద్ధ చతుర్థి నాడు ప్రమాదవశాత్తూ చంద్రుని దర్శనమైతే, ఆ రోజు గణపతిని పూజించి శమంతకమణి కథను విని పూజాక్షతలు తలపై వేసుకున్నట్లయితే నీలాపనిందలు పొందకుండా వుంటారు" అని చెప్పాడు. దాంతో దేవతలు, మునులు సంతోషించి తమ ఇళ్ళకు వెళ్ళిపోయారు.

ప్రతి సంవత్సరం భాద్రపద శుద్ధ చతుర్థి నాడు దేవతలు, మహర్షులు, మానవులు మొదలగువారు గణపతిని పూజించి, తమ కోరికలు నెరవేర్చుకుని ఆనందంగా వున్నారని – శాపమోక్ష విధానం శౌనకాది మునులకు వివరించిన తర్వాత, సూత మహాముని తన ఆశ్రమానికి వెళ్ళిపోయాడు.



సర్వే జనా స్సుఖినోభవంతు